Sri Kondavalasa Srinivas Rao has also served Chattisgarh Sistakarana Association as its President for some time ago. He also mediated some Marriage Negotiations in his personal capacity and all such marriages have been successful and they are leading happy lives. He never stakes any claim to get any appreciation for such service. He always says that marriages are fixed by the almighty in the heaven. After all he is just a meditator and that appointment is also fixed in the heaven. The septuagenarianSri Kondavalasa Srinivas Rao is still active, hale and hearty and has been helping the people in need and who-so-ever comes to him for any drafting works or any advices/suggestion, or for any kind of help. He always tells that his life is like an open book. There's nothing to hide and seek in this. He helped many people in his life. His beneficiaries even now come to him to show their gratitude to him.He is jovial, spruce and active and energetic. He passes his time in writing poems, taking part in various social programmes, talking to his old friends, passing his days in prayers and with his happy family. He emotionally shares his reminiscent days in Kharagpur with his friends.

All India Pravasandra Sistakarana Association wishes Sri Kondavalasa Srinivas Rao a happy, salubrious and a long life.











**DISCLAIMER**

AIPSKA is a Welfare organisation to serve Sistakaranam community settled in different parts of India and abroad. The News Letter SISTA VELUGU is a Voice of Sistakaranam families to know each other better and communicate free of cost within community. The content published therein is purely about our welfare activities and to protect our rich traditional value systems like festivals, rituals, history and community development activities. We own the rights and any one copies and publishes its content will be legally liable to be sued. This issue is printed and published by Editor in Chief - Shri.Hari Mohan Patro and News letter designed by Associate Editor- Shri. B. Shashank and Rashmi. For more details please reach out to Managing Editor- Shri Chowdari Prasad Email id : chowdarip@gmail.com | Contact Number :9482549472/ 9242124642.

# తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా సాహిత్య వేదిక లో

# తెలుగు కవితా స్రవంతి



గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు

గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు తెలుగు వ్యావహారిక భాషా ఉద్యమాన్ని, గురజాడ అప్పా రావు గారి తో కలసి మొదలు పెట్టేరు. చివరకు ఆ ఉద్యమంలో ఆయనే గెలిచారు. "తెలుగు" వ్యావహారిక భాషగా గుర్తింపు పొందింది. అందుకే అయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపు కొంటారు. ఈ సందర్భంలో అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ "సాహిత్య వేదికా" విభాగం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కవితా స్రవంతి కార్యక్రమం జరిపించింది. ఈ కవితా స్రవంతిలో ప్రముఖ కవులు రచించిన అద్భుతమైన కవితలను ఎంపిక చేసి ఇచ్చట ప్రచురించ బడినది.




జె.విజయ కుమారి
విశాఖపట్నం


## తెలుగు భాషలో

అక్షరాలు వరుసగ పేర్చిన ముత్యాలు..
పలికే పదాలు కమ్మని కోకిల గానాలు..
తెలుగు మాటలు ముద్దుల మూటలు
తేనెలతీయదనాలు ఒలకబోయు తెలుగు
పదాలు.. తెలుగు భాషలో అన్నమయ్య
రచించిన భక్తిగీతాలు. త్యాగయ్య విరిచిత
తెలుగు కీర్తనలు... ప్రతి తెలుగువారు
ఆలపింతురు కదా భక్తితో.. గిడుగు వారు
తెలుగుభాష అభివృద్ధి కి ఎంతో పాటుపడ్డ
మహ నీయులు.. ఆయన తెలుగు తల్లికి
గొడుగు పట్టి తెలుగుభాషను క్షేమంగా
వుండేందుకు చేసిన శ్రమనుమనం
వమ్ముచేయవద్దు అమ్మని గౌరవించినట్లు
తెలుగుభాషను అభిమానిద్దాం ఇతరభాషల
పిడుగులకు మనతెలుగు భాషబెదరదని
నిరూపిద్దాం... తెలుగు తల్లి కి వందనాలు
తెలుగు భాషకు అభినందనాలు




గౌరీప్రసాద్ కరకవలస
విశాఖపట్నం


## ** తెలుగు భాష **

పసితనం అమ్మ ఒడిలోనే తెలుగు శ్రీకారం..
తెలుగువానిగా పుట్టి నందుకు గర్వకారణం ..
అమ్మా ..అనే పిలుపులోనే తెలుగు భాష గొప్పతనం..
అమ్మ లాలిపాటల మాధుర్యం తెలుగు బాష శ్రావ్యం..
అమ్మ..అత్త.తాతల పదాలతో తెలుగుభాష నుడికారం.
తర .తరాలుగ తెలుగోన్నతికి పాటుపడే మహానుభావుల
కృషిఫలితం .తెలుగు భాష గొప్పదనం మహా మహుల
రాజులు. రాజ్యాలు పోయినావారి తెలుగు భాష ఔన్నత్యంకై
వారి సేవ అమోఘం షంస్కృతాంధ్ర బాషలలో ప్రావీణ్యుడైన
శ్రీకృష్ణదేవరాయ...తెనుగున "ఆముక్తమాల్యద"రచన్న
దేశ బాష లందు తెలుగు లెస్సగా చెప్పిన పైనం
ఎందరో కవులు మనకందించిన సాంస్కృతిక తర్జుమా
తెలుగుకావ్యాలు....రామాయణ....మహాభారత
యితిహాసలు...ఇంకా ఎన్నో ఎన్నెన్నో... తెలుగు భాషను
వ్యావహారిక భాషగా... సమాజ శ్రేయస్సే ధ్యేయంగా
కందుకూరి.. గురజాడ..గిడుగు వారు సమకాలినులుగా
తెలుగు వ్యావహారిక బాషాభివృద్ధిగ కృషిలో... ముఖ్యులు..
గిడుగు వారు... తెలుగు వ్యహారిక బాషా..ఉద్యమ
పితమహులుగా కొనియడే శ్రీగిడుగు మమూర్తి
పంతులుగారు జన్మదినమే..తెలుగుబాషా దినోత్సవం...
మన అందరి కృషితో"" తెలుగును బ్రతికిద్దాం"" తెలుగు. "
వెలుగై ప్రకాశింప చేద్దాం"" జై తెలుగు భాషా.. జై ..జై..తెలుగుబాషా




డా. మురహరరావు ఉమాగాంధి
విశాఖపట్నం


## అందమైన తెలుగు

డా. మురహరరావు ఉమాగాంధి

అందమైన తెలుగు..
ఆనంద రవళి తెలుగు
సుందర పదముల పొందిక
వందిత వాగ్దేవి పలుకు...2
!అందమైన...!

గోధూళి వేళ లోన..
గోపాలుని వేణువున...
గుమ్మపాల వెన్నలోన..
ముద్దుగుమ్మ సొగసులోన...
మురిపెముగా మురిసే తెలుగు..
వెన్నెలలా మెరిసే తెలుగు...
మధుకర కుదురాక్షరమై.,
మానస బృందావనమై..
!అందమైన!
అల్లసాని జిలుగు వులుగు!
రాయల రాయంచ పరుగు!
అమ్మ ఒడిని తలపించే...
కమ్మనైన పిలుపు తెలుగు...!

నెమలి నడక కులుకులోన...
వాన చినుకు తళుకు లోన...!
తెలుగు వెలుగు చాటినది..
మన ప్రాణ మైన జీవనది..
! అందమైన !

# తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా సాహిత్య వేదిక లో

# తెలుగు కవితా స్రవంతి



## తెలుగు భాష తీయదనం

వాడాడ ఉమామహేశ్వర్ రావు
ఖరగపూర్

తెలుసు కోరా, తమ్ముడూ!
తెలుగు భాష కమ్మదనం,
తేనె లొలుకు, తెలుగు భాష
పలుకు పలుకునా తీయదనం.
మల్లె పువ్వంటి, తెలుగు భాష,
విదజల్లును పరిమలాలు,
తెలిసుకోరా తమ్ముడూ!
తెలుగు భాష గొప్పదనం,
అమ్మ ఒడి వంటి చల్లదనం.
తెలుగు భాష  చక్కదనం
అమ్మ పిలుపు లోనున్న,
అనుబంధం, మమ్మీలో లేదురా,
"నాన్న" పిలుపులో నున్న,
అనురాగం, డాడీలో లేదురా!
తెలిసుకోరా తమ్ముడూ!
తెలుగు మన అమ్మ భాషరా
తెలుగు భాష గొప్పదనం,
చెప్పుకుంటే తరగనిదిరా
మన తిండ్లలో నున్న రుచి,
పిజ్జాలు, బర్గర్లలో లేదురా!
మన సంగటిలోనున్న సంగతి,
మరి దేనిలో లేదని తెలుసుకో.
తెలుసు కోరా తమ్ముడూ!
తెలుగు భాష సమ్మదనం.
మన చదువుల్లో నున్న సారం,
కాన్వెంటు చదువుల్లో లేదురా!
పెద్దబాల చదివినోడు, నాడు,
లోకాన్నే తెలుసుకునేవాడురా!
తెలుసు కోరా తమ్ముడూ .....
తెలుగు జాతి గొప్పదనం
తెలుగు భాష కమ్మదనం

## తెలుగు శృతి



డబ్బీరు ప్రభాకర్ ,రాయపూర్.

సుప్రభాత సూర్యోదయం లో నింగికెగసే తొలి వెలుగు మదిలో మెదిలే భావ మృత వింజామర మంజరి
నా తెల్లవారి తెలుగు

పద్య ప్రబంధ రచనా కావ్య కమనీయ పదాల తేనెమూట అక్షర సీమలో ఆకాశాన్ని తాకే మృదుమధురమైన నా తెలుగుతేట

వినీలాకాశంలో సూర్య కాంతి కిరణాలు చినుకులను చీల్చుతూ ప్రత్యక్షమైన హరివిల్లు
తరతరాలకు

సజీవనదిగా పరవళ్లు తొక్కుతూ ప్రవహించే నా తెలుగు జల్లు

నదీ నదాలు తనలో ఐక్యం గావించుకుని నింగికీ నేలకు సమన్వయం కుదిర్చే సాగరఘోష
జన్మ జన్మల బంధాను బంధాలని చిరస్మరణీయంగా అమరం చేసే నాతెలుగు భాష.

# తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా సాహిత్య వేదిక లో తెలుగు కవితా స్రవంతి



గండ్రేటి తిరుపతి రావు
విజయవాడ

## తెలుగు బాషకు వెలుగు పలుకులు నిచ్చి


వెలుగు నింపిన వెన్నెల వేల్పు తాను
గిడుగు రామమూర్తి గెలిచి
యడుగు వేసి
పిడుగు పడినను వెరవని
పితరుడతడు.
ద్విపద రూపం , శీర్షిక: గిడుగు
రామమూర్తి గిడుగు రమణీయ యడుగు!
ప్రేమ మూర్తి పిడుగుపరవశ ముయగు!!
తెలుగు లో మాట్లాడు తెలివితో యనుచు!
తెలుగు ను వెలిగించె తెగువతో యతడు!!
వెలుతురు పంచేను వెలుగు నిచ్చేను!
వెలుగును పరిచేనువేడుకిచ్చేను!!

## తెలుగు వెలుగు



శ్రీమతి రాజేశ్వరి కుప్పిలి

అందరి దైవం అమ్మ
దైవానికి దైవం అమ్మ
దేశ భాషలందు తెలుగు లెస్స
ప్రపంచ భాషలకు ఆది తెలుగు
పలుకుటకు, నేర్చుటకు వ్రాయుటకు,
సులభం తెలుగు. అందమైనది తెలుగు
అద్భుత మైనది తెలుగు
తెలుగు వెలుగులు
విరజిమ్ము తున్నాయినలు దిశలా
తీయ తీయని తెలుగు
తేట తెల్లనైన తెలుగు,
కళ్ళు తెరవండి తెలుగు వెలుగుల్నివీక్షించండి



జే.వి.సి.బాబు, హైదరాబాద్

## శీర్షిక : తపించు తెలుగు కోసం

అమృతం కన్నా, అమ్మ పాల కన్నా
జుంటి తేనె కన్నా, తేట నీటి కన్నా
అన్య భాషలకన్నా, అమ్మ భాష మిన్న
మాట్లాడు ఎవరు వద్దన్నా, పోట్లాడు ఎవరు కాదన్నా
పాల మీగడ కమ్మదనం తెలుగు
అరవై అక్షరాక్షతల వెలుగు తెలుగు
పదహారు అచ్చులు, నలభై ఒక్క హల్లులు
కలిస్తే కూరుతాయి శ్రావ్యమైన శతకోటి శబ్దాలు
దేశభాషలందు లెస్స నా తేనె తెలుగు
ఏ పొరుగు భాషైనా లెస్సే దీని ముందు
పాశ్చ్యాత్యులకు ఇది ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్
దక్షిణాది భాషలలో తెలుగు ఈస్ ది బెస్ట్
కవితకు కమ్మని భాష్యం తెలుగు
తెలుగు కవిత వింటే పులకింత కలుగు
తెలుగు కవిత వింటే ఒత్తుడులు తొలగు
అది జనదీపికగా ఇంటింటా నిండుగ వెలుగు
తెలుగు భాష ఔన్నత్యం చేరాలి దిగంతాలకు
మాతృభాషపై మమకారం పెరగాలి తరతరాలకు
దానికి శ్రీకారం, ఈ ఉగాది నుండి మనమే చుడదాం
తెలుగు మాధ్యమంలోనే మన పిల్లలను చదివిద్దాం
కమ్మనైన అమ్మ భాష తెలుగు
మాట్లాడితే తేనె తీపులు జిలుగు
మాతృ భాష మనుగడే జాతికి మెరుగు

## తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా సాహిత్య వేదిక లో
## తెలుగు కవితా స్రవంతి



# గిడుగు – తెలుగు

ఢిల్లీ శంకర్ పట్నాయక్ పక్కి

(తెలుగు) (పిడుగు) ల (వెలుగు)( గిడుగు)
నవ చైతన్యంతో
పదాల పరవళ్లకు  సూర్యుడై  ధవళ కాంతిని
ఇచ్చిన భాషా ప్రేమికుడు  గిడుగు
అక్షరం క్షరం కాదనీ
స్ఫూర్తిని నింపే
భాస్వర మని
జాతి నిర్మాణంలో స్వరం కలిపే సుస్వర మని
నమ్మిన
ముందు చూపు
కలిగిన
భాషోద్యమ కారుడు గిడుగు
యాసలన్నీ పోగేసి
పదాల అల్లికల మెలి వేసి
గ్రంధీకరించిన భాషావేత్త మన గిడుగు

పరాయి భాషా మోహం లో ఆక్రమితమౌతున్న
తరుణంలో కాపాడగ వచ్చిన సురుడు
మన గిడుగు
గొడుగు పట్టి భాషను రక్షించిన  వామనుడు
మన గిడుగు
తెలుగు భాషను పరిరక్షణకు పాగా కట్టాడు
తెలుగు యాసల ప్రాసల లాలసల వలసలు ఆపాడు
భావి తరాలకు మాతృ స్వరం అందించి
బీడైన భాషను తన దైన శైలిలో దున్నిన్చి
అక్షర సేద్యం చేయించి
భాషా ఫలాలు అందించిన
కర్షక ఋషీ వరుడు మన గిడుగు...
గిడుగు గిడుగు
తెలుగు తెలుగు
విడదీయలేని ద్వంద్వ పదాలు
తెలుగుకు వెలుగు నిచ్చిన అరుణ కిరణాలు

# తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా సాహిత్య వేదిక లో



# తెలుగు కవితా స్రవంతి

అనంత ప్రసాద్ డొంకాడ
హైదరాబాద్

## భాష దినోత్సవం శుభాకాంక్షలు

ఆకాశం నుండి జాలువారుతున్న వర్షపు చినుకులా

తేట తెల్లనిది మన తెలుగు

తేనెలాంటి తీయని పలుకు మన తెలుగు

వినులకు విందు - పసందైన మన తెలుగు

కనులకు కమనీయం - సుమాక్షరాల మన తెలుగు

అరువది నాలుగు కళలను -

అలవోకగా రంజింప చేయు మన తెలుగు

సుందర సుమధుర సమ్మోహనాల సమాహారమే మన తెలుగు

అయితే

భారతీయ భాషలలో మన తెలుగు, హిందీ, బెంగాలి తరువాత స్థానం

(3వస్థానం)నుండి 4 వ స్థానంకు దిగిపోయింది. 3వ స్థానంకు మరాఠీ

చేరుకుంది. మరి మన భాష ఎందుకు దూరం అవుతుంది?

మన భాష తీయనైనిది. కాబట్టి ..

చక్కెర వ్యాధి వస్తుంది అని దూరం పెడుతున్నామా?

లేదు. మరి..

మన తరం తెలుగు ఇష్టపడతాం.

కానీ మన భావి తరాలకు తెలుగును నేర్పుతున్నామా?

ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు.

మన ఇంట్లో మన పిల్లలకుగాని, మనుమళ్లకు గాని తెలుగు నేర్పే

ఏర్పాట్లు చేస్తున్నామా?

తెలుగును నేర్పుతూ/ నేర్చుకుంటూ....ఇతర భాషలను అభ్యసిస్తూ...

ఆంగ్ల భాష. - తప్పక నేర్చుకోవాలి. సాంకేతక విద్యలకు,విదేశీ

చదువులకు ఆంగ్ల భాష ముఖ్యం. విదేశాల్లో రాణింపు వస్తుంది.

హిందీ భాషనేర్చుకోవడం.. ఇదీ మంచిదే. భారత దేశం లో ఎక్కడైనా

బ్రతుకు తెరువుకు ఉపయోగ పడుతుంది.

కొంతమంది సంస్కృతం ను రెండవ భాష గా అభ్యసిస్తున్నారు.

సంస్కృతం మీద ప్రేమ కాదు. మార్కులు ఎక్కువ వస్తాయని.

కానీ..ఎన్ని భాషలను నేర్చుకున్నా, మన మాతృ భాష -

తెలుగును మర్చి పోకూడదు.

ప్రస్తుతం...

ఇప్పటి పిల్లలు - పాఠశాలల్లో తెలుగు మాట్లాడకూడదు.

పోనీ ఇంటి దగ్గర--తెలుగు మాట్లాడితే ..అదే అలవాటు అయిపోతుంది

అని తల్లితండ్రులు,ఆందోళనతో, ఇంట్లో కూడా పరాయి భాషను పిల్లలకు

అలవాటు చేస్తూ, మాతృ భాషను దూరం చేస్తున్నారు.

ఇంకా విడ్డూరం..తెలుగు మాట్లాడే పిల్లలతో - తమ పిల్లలను ఆటలు

ఆడుకొనివ్వడం లేదు కూడా.

ఇంకా ముందుకు వెళ్తే...

మన ప్రభుత్వాలు కూడా ప్రసంగాలకు తప్ప, తెలుగును ప్రోత్సహించడం లేదు.

కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు కు వత్తాసు పలుకుతు,

తెలుగును కనుమరుగు చేస్తున్నాయి.

కాబట్టి, తల్లిదండ్రులుగా

మనం - ఇంటి దగ్గర మన పిల్లలకు తెలుగును ఆస్వాదింప చేయాలి.

తెలుగు సొగసులు భావి తరాలకు తెలియ చేయాలి.

ఆ విధంగా మనభాష అభివృద్ధికి మన వంతు సహాయం మనం చేద్దాం.

తెలుగు వెలుగు కోసం ఆఖరి వరకు చదివినందుకు ధన్యవాదాలు.

# రాఖీ వేడుకలు







వాడాడ:చంద్రశేఖరరావు
విశాఖపట్నం

వాడాడ ఉమామహేశ్వర్ రావు
ఖరగపూర్.

## అందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు

## శీర్షిక :రక్షాబంధనం

అన్నా చెల్లెళ్ళ అనుబంధాలు

అక్కా తమ్ముళ్ళ అనురాగలు

ఇది ఎన్నోజన్మల అనుబంధం

ఆదేవుడు ఇచ్చిన గొప్ప వరం

ఒకే రక్తంతో పుట్టిన వాళ్ళం

ఒకే ఇంటిలో పెరిగిన వాళ్ళం

చీకూచింతా తెలియనివాళ్ళం

అమ్మానాన్నల సంరక్షణలో

ఆనందంగా బ్రతికే వాళ్ళం

తరతరాల సంస్కృతి మనకు

ఏనాడో ఇది నేర్పిన బంధం

బంధాలన్నీ బందీలుగ మారి

బంధుత్వాలే మూసుకుపోయి

అంధకారంలో బ్రతుకుతున్న

నేటి సమాజం మనుషులకు

రాఖీ పండగ రోజైన అన్నా చెల్లెళ్ళ

అనుబంధాలు,

అక్కాతమ్ముళ్ళ అనురాగాలు గుర్తుకువస్తే

అదే చాలు, అవే దేవుడు ఇచ్చిన వరాలు.

## "రాఖీ బంధనం"

అక్కా తమ్ముళ్ల అనుబంధానికి,

మరో బంధమే, రాఖీ బంధనం,

అన్నా, చెల్లెళ్ళ అనుబంధానికి,

సంకేతమేరా! రాఖీ బంధనం. ||అక్కా తమ్ముళ్ల||

రాఖీ కట్టినప్పుడు చెల్లెలు,

విడిచే కన్నీటి బొట్లు,

ఆనంద భస్పాలు కావురా...

అన్న భాద్యతకు గుర్తురా ||అక్కా తమ్ముళ్ల||

ఆ బంధానికి అన్న చేసే ఒప్పందం,

కంటికి రెప్పలా నిన్ను కాపాడుతానని,

తమ్ముడు, అక్కకు చేసే ఒప్పందం,

నిన్ను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ||అక్కాతమ్ముళ్ల||

అన్న తమ్ముళ్ల నుదుటున పెట్టే ఆ బొట్టే

అన్నాతమ్ముళ్లకు శ్రీరామ రక్షరా

అనాదిగా వస్తున్న ఈ బంధం

పవిత్ర బంధము కాక ఇంకే మవునురా?

|అక్కాతమ్ముళ్ల|

ఏడాదికో మారు వచ్చే ఈ రాఖీ పండగ

అందరూ కలుసుకునే ఒక సుదినమురా

అనురాగాలు పంచుకొనే మంచి రోజురా

అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి గుర్తు చేసేది

రాఖీ పండగేరా రాఖీ పండగేరా! ||అక్కా తమ్ముళ్ల||

వాడాడ ఉమామహేశ్వర్ రావు ఖరగపూర్

# రాఖీ వేడుకలు



ఢిల్లీ శంకర్ పట్నాయక్ పక్కి

## రక్షాబంధనము

రక్షణతో కూడిన అనుబంధం
రక్షా బంధనం...
సోదరీ సోదరుల అప్యాయత పెంచే ఇంధనం...
ప్రతి ఇల్లు కావాలి
వాత్సల్యపు నందనం...
ఇలాంటి సంస్కృతి కల్పించిన ఈ దేశానికి వందనం...
మనికట్టుకు కట్టిన  రాఖీ...
పాడాలి మమతల సాఖి..
అవ్వాలి సంప్రదాయాలను గుర్తు చేసే లేఖి...
సోదరుని కరం...
సోదరికి శ్రీకరం...
ఆశీర్వాదంతో శ్రీకారం...
బ్రతుకు అంతా శుభకరం.....
స్త్రీ కి నాన్న కథానాయకుడు.....
సోదరుడు అపర స్నేహితుడు....
అన్నింటా తోడు నిలిచే గంధర్వుడు....
రక్త బంధం పెన వేసుకున్న పురుషుడు
తల్లి తర్వాత వాత్సల్యం చూపేది సోదరి....
అమ్మంత అమ్మే కదా మరి...
లాలిత్యపు ఆగడాల లాహిరి...
సన్నిహితపు జగడాల లహిరి....
నిలవాలి అన్నా చెల్లెళ్ల బంధం చిరంతం...
రాఖీల ఉత్సవాలే జరగాలి దిగాంతం...
చరిత్రలో నిలవాలి
ఆసాంతం...
అన్న చెల్లెళ్ల ప్రేమకు లేదు అనుపాతం...



డబ్బీరు ప్రభాకర్

సూర్య చంద్రుల శ్రీ
చతుష్షష్ఠి కళలతో
శ్రావణ పూర్ణిమ సంధ్య
పడమటికి జారుతున్న దివాకరుడు
తూర్పు నుండి
చేరుతున్న సుధాకరుడు
సహోదరులిద్దరికీ
క్షీరసాగరంలో
ఇరుపైపులా గాంచి
చతుర్భుజ పద్మ ప్రియ
శ్రీమన్నారాయణునికి నమస్కరిస్తూ
కుడిచేతిని చాచి ప్రభాకరుడి మణికట్టుపై
ఎడమచేతిని చాచి
సుధాకరుని ముంజేతిపై
రక్షాబంధనం గావించిన
అపురూప దృశ్యానికి ప్రణామం

# రాఖీ వేడుకలు



రాజేశ్వరి. కుప్పిలి

## రాఖి పండుగ వచ్చింది.

అన్నయ్యదగ్గరికి నన్నుతెచ్చింది,

ఆనందాల్నే ఇచ్చింది.

అందరం కలిసి హాయిగా గడిపేము

అమ్మానాన్నలను తలచుకున్నాము

హాయి హాయిగా

సంతోషంగా రోజంతాగడిచింది

రాఖీ

పండుగకు

ధన్యవాదములు

## రాఖీ పండుగ



జె.విజయకుమారి
విశాఖ

అన్నదమ్ముల అక్కచెల్లెల్ల
అనురాగాలపండుగ
బాల్యం లో చీటీకిమాటికి
ఎన్నితగవులాడుకున్నా
పెద్దవారయ్యాక
అన్నీ మరచి అభిమానాన్ని
పెంచుకుంటారు పంచుకుంటారు
అనురాగాన్నంతటినీ
కలబోసి ..అన్నదమ్ములు తమ
అక్కచెల్లెల్ల కి కానుకులు
సమర్పించికుంటారు ప్రేమనంతా రంగరించి
వాటిని ఎంతోఅపురూపంగా
భధ్రపరచుకుంటారు
అక్కచెల్లెల్లు..
అన్నదమ్ములు
అక్కచెల్లెల్ల నడుమ
పెరుగుతాయి అభిమమానాలు
ఇచ్చిపుచ్చుకునే ప్రేమలతో...



V. Ashwik Kumar,
Abu Dhabi





V. Ridhima,
Abu Dhabi

# “శిష్ట కరణాల ఇండ్లలో శ్రావణ వరలక్ష్మి వ్రతాలు".

ఆహ్లాదకరమైన వాతావరణం, పరవశింపజేసే ప్రక్రుతి పచ్చదనం, వచ్చే పోయే వర్షపు ఝల్లులతో మనోహరంగా, రమణీయంగా మారిన ప్రక్రుతి అందచందాలు. పక్షుల కోలాహలం, కోయిలమ్మ కూతలతో ప్రక్రుతి శ్రావణ మాసానికి స్వాగతాలు పలుకుతున్నాయి . శ్రావణ మాసంలో వరలక్ష్మి దేవి పూజలతో ప్రతి ఇంట జరిపించుట మనకు అనాదిగా వస్తున్న సాంప్రదాయం. కొత్త కోడళ్లతోఅత్తవారింట వ్రతాలూ చేయించడం కూడా మన సంప్రదాయాలలో ఒక భాగమే. ఈ శ్రావణ వరలక్ష్మి పూజలు మన శిష్టకరణల కుటుంబాలు సాంప్రదాయ బద్ధంగా, ఆనందంగా మరియు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యముగా రెండవ శుక్రవారంవరలక్మీ పూజలు జరుపు కొనుట ఆనవాయితీ. వీలు కాని వాళ్ళు మూడవ, నాల్గవ శుక్రవారాలలో కూడా పూజలు జరుపు కుంటారు. ఘుమ ఘుమలాడే సాంప్రదాయపు పిండి వంటలతో, రకరకాల పండ్లతో, పరమాన్నాలతో, వరలక్ష్మి దేవి పూజలు చేస్తారు.

## అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ కుటుంబాలు వరలక్ష్మి పూజలు జరుపుకున్న కొన్ని చిత్రాలు



శ్రీ బలివాడ హరిబాబు గారు విశాఖపట్నం



శ్రీమతి కుప్పిలి రాజేశ్వరి గారి అబ్బాయి అమెరికాలో వాళ్ళ ఇంటిలో చేసుకున్న పూజ.



శ్రీమతి జే.విజయ కుమారి, పూణే



శ్రీమతి పక్కి రాగ చంద్రిక గారు, వరంగల్



శ్రీమతి డబ్బీరు రమా సత్య దేవి గారు , దుర్గాపూర్ (ప.బె)



శ్రీమతి దనమంతరావు అనురాధ గారు, ఖరగపూర్.



శ్రీమతి రాజ కుమారి పాత్రో గారు, రాయపూర్






శ్రీ కొండవలస శ్రీనివాస రావు గారు, రాయపూర్.

# "సాహిత్య వేదికలో ఈ మాసం వ్యాసం"

# వృధ్యాప్యం వరమా ? శాపమా ?



## వృద్ధాప్యం వరమా?శాపమా?

**రాజేశ్వరి పట్నాయక్**
**విజయనగరం**

వృద్ధాప్యం అన్ని బాగుంటే వరమే.

అన్ని బాగుండడం అంటే, డబ్బు హోదా అనే కాదు పిల్లలు బాగా చూసుకోవడం అందరూ గౌరవించడం వగైరా. హేమ తో పిల్లలు చూసు కోవడం అంటే వారికి అన్నీ తెచ్చి పెట్టడం అని అందరూ అనుకుంటారు, కానీ కాదు.

ఏమి పెట్టక్కర్లేదు నలుగురుతో నారాయణ, అందరం కలిసి కలోగంజో త్రాగవచ్చు. గాని ఎందులోనూ దూరకండి, మీ సలహాలు పాత చింతకాయ పచ్చళ్ళు, పెట్టింది తిని హాయిగారామకృష్ణ అనుకోండి అంటే దానిని శాపమనాలా?వరం అనాలా?

ఏమీపెట్టని కొడుకులు కోడళ్ళు కంటే నయం అని వరం అనుకోవాలా ?

స్వాతంత్ర్యము లేని ఆ ప్రేమను శాపమ నాలా? ఇదే కాకుండా శారీరక బాధలు, ఎక్కడికీ వెళ్లలేని అశక్తత, ఎవరికీ ఏ మాట అనలేని, అనకూడనిపరిస్థితి కాలం గడుస్తున్న కొద్దీఎవరో ఒకరు ఆధారంగా ఉండాలి

పాపం పిల్లలు మా త్రం వారి పనులు వారిబరువుబాధ్యతలు మధ్య మన గురించి కూడా కష్ట పడాలి అంటే వారికి కొద్ది రోజులకు కాకపోతేకొద్దిరోజుల కైనా చికాకు కలగ వచ్చు. ఇది శాపమా? వరమా?

వృద్ధులు కూడా మంచి మనసుతో ఆలోచించి పిల్లలతో సహకరించి వారి చెప్పినట్లు వింటూ హాయిగా రామకృష్ణ అనుకుంటే, వృద్ధాప్యం కూడా వరమే అవుతుంది వృద్ధుల లో ఓపిక సహనం లేకపోతే వృద్ధాప్యం ఒక శాపం అవుతుంది.

ఇది నా 72 సంవత్సరముల వయస్సులో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయి నీగా పదవి విరమణచేసిన,నేను స్వానుభవం మీద నాకు తెలిసిన విషయాలు రాశాను

## వృద్ధాప్యం వరమా?శాపమా?



జె.విజయకుమారి
విశాఖపట్నం

బాల్యమంతా గడచిపోవు
ఆడుతూ పాడుతూ
తల్లి దండ్రుల ప్రేమలో
వాత్సల్యం లో హాయిగా..
కౌమారంలో చదువులు ఉద్యోగాలు
ఆపై వివాహంపిల్లలు వారి చదువులు
ఉద్యోగాలు..ఇలాగడచిపోతుంది.
.అప్రయత్నంగా..బాధ్యతలు మీదపడి
తమకేంకావాలో తెలసుకునేలోగా వృద్ధాప్యం
మీదపడుతుంది శక్తి
సన్నగిల్లతుంది నిస్సహాయత ఆవరిస్తుంది..
ఆసమయంలో పిల్లలు మంచిమనసుతోతల్లిదండ్రులులను
చేరదీసి ప్రేమను పంచి ,వారితో కొంతసమయంగడిపి
మానసిక ధైర్యాన్నిస్తే
వృద్ధాప్యం వరమేగా..
తల్లిదండ్రులు బరువనిభావించి
డబ్బు పంపితేచాలనుకుని
ఆప్యాయతలకు అభిమానాలను మరచి
నిర్దయగా ప్రవర్తిస్తే
వృద్ధాప్యం శాపమేకదా...
అగాధమైనజలనిధిలోదాగిన
ఆణిముత్యాల్లా..ప్రతి మనిషిలో
కొన్ని నైపుణ్యాలు
దాగివుంటాయి..వాటిని వెలికి
తీసిసానపెడితే మానసికోల్లాసంతోవృద్ధాప్యాన్ని
జయించవచ్చు..వృద్దాప్యం
శాపం కాదు.వరంగా భావించవచ్చు

# "సాహిత్య వేదికలో ఈ మాసం వ్యాసం"

# వృధ్ధ్యాప్యం వరమా ? శాపమా ?

## వృద్ధాప్యం శాపమా? వరమా?




వాడాడ చంద్రశేఖరరావు
విశాఖపట్నం


అన్నీ అనుకున్నట్లు జరిగితే
వృద్ధాప్యం ఒక వరం లాంటిది!
లేకుంటే మన కళ్ళముందే నరకం
చూడవలసి వస్తుంది!
జీవితంలో అన్ని దశలుకంటే
వృద్ధాప్య దశ దాటడమనేది ప్రతి మనిషికి
ఒక వరం!

1. బాల్యం అంతా అమ్మా, నాన్నల ఆలనా, పాలనలో హాయిగా సాగిపోతుంది!
అమ్మా, నాన్న కంటికి రెప్పలా చూసుకొంటూ మనలను పెంచి పెద్ద చేస్తారు!
బాల్యం అంతా అమ్మా, నాన్నల సంరక్షణలో గడిచిపోతుంది!
2. బాల్యం నుండి కౌమారంలోకి అడుగు పెట్టేసరికి,
బయట ప్రపంచాన్ని తెలుసుకోవడం మొదలుపెడతాడు మనిషి,
ఆ అనుభూతితో ఆనందాల కోసం
ఆరాటపడుతూ,సంసారజీవితంలోకి
తొంగిచూస్తాడు!కౌమారం నుండి యవ్వనంలోకి అడుగుపెడతాడు!
3.యుక్త వయసు వచ్చేసరికి అసలు కథ మొదలౌతుంది!అదే సంసార జీవితం!
సంసారసాగరంలో తేలియాడుతూ,
సుఖ, సంతోషాలలో మునిగి తేలుతూ,
పిల్లాపాపలతో ఆనందంగా సాగిపోతుంది
ఉరకలువేసే యవ్వనం!
4. పై మూడు దశలు దాటి నాల్గవ దశలోకి
అడుగు పెడుతుంది వృద్ధాప్యం!ఇంతవరకు అనుభవించే ఆనందాలు, అనురాగాలు,
ఆప్యాయతలు, పెద్దలకిచ్చే గౌరవ, మర్యాదలు, అన్నీ తుదిశ్వాస విడిచే వరకు
జరిగితే, అంతకంటే కావలసింది
ఏముంటుంది ఈ వృద్ధాప్యానికి!అలాజరిగితే అదే గొప్ప వరం!
కళ్ళు కనబడక, చెవులు వినబడక, శరీరం ముడతలుపడి సహకరించక,
నా అనే వారి ఆధరణ లేక అనాధాశ్రమాలే వృద్ధులకు ఆశ్రమాలైతే...
ఆ వృద్ధాప్య జీవితం కన్నుల ముందే చూపిస్తుంది నరకం.అదే శాపం.
అలా జరగకుండా వృధ్ధవ్యం ఆనందంగా ఆరోగ్యంగా గడవాలని మనసా వాచా
కోరుకుంటుంది నా హృదయం!
సర్వే జన సుఖినోభవంతు

## OLD AGE - A BOON OR CURSE




By Raj Kumari Patro


We grow old when we stop growing. As long as, we are growing, we are full of vigour and zeal, strong and powerful with the knowledge of years we have lived. Once we start feeling that we are outgrown and our time is over, we become the odd man out. Let us continue growing simultaneously mentally along with the next generation. So that they can not forget that they are our offspring. Ageing physically can be contradictory to mental growth. The generation gap may be miserably wide but age is an issue of mind over matter, if you don't mind it doesn't matter. Change is the way of nature, we need to change with time and taste of the youth and compromise accordingly as per the need of the hour, keeping intact our own identity. Our actual age is what we feel and how we live Our lifestyle and our presentation reflects our age. However, life is not a bed of roses even during youth. We may forget the challenges and struggles but we can be better only if we believe in ourselves more than anybody else, which will help us to take things easily and achieve more.

Minimise your expectations but not your concern for your brotheren.

Life is beautiful and old age is a part of it .

# "సాహిత్య వేదికలో ఈ మాసం వ్యాసం"

## వృద్ధ్యాప్యం వరమా ? శాపమా ?



**Dabbiru Ramasatyadevi,**
**Durgapur**

వృద్ధాప్యం వరమ శాపమా.

ప్రకృతి సిద్ధంగా ప్రతీప్రానికి ప్రాప్తించును బాల్యము ఎవ్వనము కౌమారము వృద్ధాప్యం .

ఈ నాలుగు దశలలో ఆకరిదశ వృద్ధాప్యం. ఎవ్వనములో ఆర్గించుకొన్నవి వృద్ధాప్యంలో

అనుభవించుట కొరకు.శరీరమ సహకరించని నాడు వూత కావాలి వృద్ధులకు.

తాను ఆర్జించిన శక్తి వూతా నిచ్చినపుడు వృద్ధాప్యం వారమే.తాను ఆర్జించిన

ప్రయోజనానికి రానపుడు వృద్ధాప్యం శాపమే.

మరి. ఆర్జించిన ఆస్తి అంతస్తులు కాదు ఆత్మీయులు అభిమానించే ఆదరించేవారు

అసలైన ఆస్తి. ఆ ఆస్తి మనము జీవించినంత వరకు ఊపిరి ఆయువు ను పెంచే అద్భుత శక్తి.

ప్రేమాదరణ పొందుతున్నవారు తనవారి నుండి సుఖ సౌక్యాలు అనుభవిస్తున్న వారికి మే

వృద్దులం అన్న పదం వారి.

మస్తిర్కం లో కి

రాదు అలాంటి వారికి వృద్ధాప్యం వారమే. శాపం కాదు. ఏ ప్రేమా అభిమానానికి నోచుకోని

వారికి నమ్మి మోసపోయే వారికి బంధువులకు ఆత్మీయులు కి దూరం అయే లేక నిరాదరణ

పాలైన వారికి దుఃఖం వల్ల దిగులుతో నలభై లోనే అరవై నీ చూస్తారు. వృద్ధాప్యం నాకు

భదనిపించట్లేదు అన్నవారు తక్కువ.కృంగిపోయేవారీ ఎక్కువ ఈ రోజుల్లో.అలాంటి వారి

కిశాపం అనే అనాలి. సంతోషం సగంబలం. విచారం నరకం. ఆదరాభిమానాలు అసువు.

నిరాదరణ నీరసం నిస్పృహలు మిగులుస్తాయి. వృద్ధాప్యం వరమ్మో శాపమో వారి వారి జీవితానుభవాలు

దర్పణం. చేదు అనుభవాలు చూడగల ధైర్యం సాహసం నిపుకున్న మనసున్న మనుషులే వృద్ధా

శ్రమాలలో కోకొల్లలు. వరమూ శాపమా దరిచేర్చే ఆ పై వాడికే తెలియాలి. మోనో ధైర్యం కోల్పోవద్దు .

ధర్మాన్ని వదలొద్దు.తనదైన ధనం ధైర్యం. సంతోషమే సగం బలం .మన ఆస్తి మనమే.మన

నవ్వే మనకు తోడు.మన నీ చాయ చేయూత.అందుకే ఆనందమే జీవిత మకరందం.

స్నేహం ప్రేమ బంధం.విడువద్దు. ఇట్లు మీ రమా సత్య దేవి. నమస్తే.



వృద్ధాప్యం ?

వృద్ధాప్యం వరమా? శాపమా?

వృద్ధాప్యానికి నిర్వచనం?

డబ్బీరు ప్రభాకర్ ,రాయపూర్.

కేవలం వయసు ముదిరి తమ నిత్యావసర కార్యకలాపాలను స్వయంగా

చేసుకోలేక ఒకరి మీద ఆధారపడటమా వృద్ధాప్యం అంటే ?

ఈ అంశం ఎవరి మనస్సులో ఉదయించిందో కానీ

వారిని ప్రథమంగా అభినందించాలి.

దీని మీద ఆలోచించే వారికి మనసుని ఏదో అగాధంలోకి

కొనిపోయి ఎన్నో ఎన్నెన్నో భావాలకు ప్రాణం పోస్తుంది.

నా అభిప్రాయంలో నిజానికి వృద్ధాప్యం ఒక శాపమూ కాదు,

వరమూ కాదు .యవ్వనంలో మనం చేసుకున్న కర్మ ఫలాల ప్రతిఫలం .

అత్తా ఒకింటి కోడలే అనే సామెత ఊరికే రాలేదు. జవసత్వాలు

సహకరించే కాలంలో అజమాయిషీ చూపించడం మాని

ప్రేమాభిమానాలను కూతురుకి, కోడలికి ,కొడుక్కీ,

అల్లుడికీ సరిసమానంగా పంచినట్లు అయితే వృద్ధాప్యంలో సమస్య ప్రసక్తే రాదు .

నేటి యుగంలో యువతరం తల్లిదండ్రుల సేవలకు అంకితం కావడం లేదు .

వారి వారి జీవన గమ్యాన్ని అన్వేషిస్తూ ఆడామగా సరిసమానంగా పరిశ్రమిస్తూ

తర్వాత తర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జీవన యాత్ర కొనసాగిస్తున్నారు.

అందుకనే వారి మీద ఆధారపడక కాలం అందరినీ తన గమ్యాన్ని

చేర్చుకోక తప్పదనే భావాన్ని గ్రహించి స్వశక్తితో జీవించడం భవిష్యత్తులో

తమ నిత్యావసర వస్తువులను సమకూర్చుకొనే స్తోమతను స్వయంగా

నిర్వహించుకోవడం అలవరచుకుంటే వృద్ధాప్యం ఒకరి మీద ఆధారపడే

అభిశాపమూ కాదు

ఒకరిచేత సేవలు చేయించుకునే వరమూ కాదు.

# వృధ్ధాప్యం వరమా ? శాపమా ?

## " వృద్దాప్యం"
## వరమా ? శాపమా ?



వాడాడ ఉమామహేశ్వర్ రావు
ఖరగపూర్

మానవును జీవిత దశలలో!
ఒక దశ "అవసాన" దశ.
"షేక్స్పియర్" మానవ జీవితానికి
ఎనిమిది దశలలో విభజించాడు.
పుట్టేటప్పుడు మానవుడు
ఏ దశలో ఉండాడో
చివరి దశలో కూడా
తోలి దశలోకి వచ్చి మరణిస్తాడు.
ఇది జీవిత ధర్మం.
పుట్టేటప్పుడు మనిషికి
జ్ఞ్యానోదయం కలగదు.
తినడానికి పళ్ళు ఉండవు
ఏమి చేస్తున్నాడో తెలియదు
బంధాల గురించి తెలియదు.
స్వంతంగా తినలేదు
ఎవరో తినిపించాలి
చిన్నపిల్లకు బుజ్జగిస్తూ....
చేసిన కాల కృత్యాలకు
ఎంతో ప్రేమతో పరిశుభ్ర పరుస్తుంటారు.
స్నానం చేయించి ముస్తాబు చేసి
దిష్టి బొట్లు పెట్టి పాలు త్రాగించి
పడుకోపెడతారు.
పాలు త్రాగకపోతే ఆందోళన చెంది
డాక్టర్ల దగ్గరకు తీసుకు వెళ్లి
జాగ్రత్త పడతారు.
అల్లరి చేస్తే బుజ్జ గీస్తారు,
పాటలు పాడతారు, ఆ పిల్లోడు
నవ్వే వరకు ఆందోళన చెందుతుంటారు.
అదే పరిస్థితిలో వృద్ధులు,
మతి స్థిమితం తప్పుతుంది,
కాలకృత్యాలు మంచం మీదే,
చిరాకు పడతారు, అసహ్యించు కుంటారు.
తిడతారు, అవసరమైతే కొడతారు కూడా.

వాళ్ళని పట్టించు కోరు.
అసహ్యించు కుంటారు.
పది మందితో ఏదో పెద్ద సమస్యగా చెబుతుంటారు.
దేవుడు తీసుకు పోక ఇలాంటి వారికి,
ఎందుకు ఉంచుతాడో తెలీదు,
అని విసుక్కుంటారు.
ఎందుకు వాళ్లు ఆలోచించరు.
మాకు కూడా ఇలాంటి ఒక రోజు వస్తుందని?
వృద్ధులు, వృధ్ధాప్యంలో చిన్న పిల్లల్లా ప్రవర్తిస్తారు.
అటువంటి వాళ్లకు చేసే సహాయమే
చివరివరకు మనతో వస్తుంది.
వాళ్ళ సేవ చేయడమే నిజమైన సేవ.
నేను చేయలేను, నాకు ఓపిక లేదు,
ఎక్కడో అనాధాశ్రంలో పడేయండి,
వాళ్ళే అంతా చూసుకుంటారు.
పోనీ వాళ్ళ సేవలకై ఒక మనిషిని పెడదామంటే,
డబ్బులు ఎవరిస్తారు అనే ఎదురు ప్రశ్న.
అందుకేనేమో అంటుంటారు పెద్దలు,
నడుస్తూ చనిపోతే మంచిదని.
తల్లిదండ్రులు తమ కొడుకు,
చేతులుమీదగా వెళిపోతే చాలు అనుకుంటారు.
కొడుకు తొడమీద ప్రాణం విడవడం
అదృష్టమని భావిస్తారు.
కానీ అలాంటి అదృష్టం ఎంతమందికి,
దొరుకుతుంది ఈ రోజుల్లో?
ఒకప్పుడు వృధ్ధాప్యం వరమే
పెద్ద ఉమ్మడి కుటుంబాలు.
మనుషుల్లో దయ, భక్తి, పాపభీతి,
పెద్దలంటే గౌరవం ఉండే రోజులవి.
ఆనందంగా పది మంది చేతుల
మీద వెళ్లి పోయేరోజులవి.
ఓదార్చేవారి కంటే ఏడ్చేవారి సంఖ్య ఎక్కువ?
ఇప్పుడు ఏడ్చే వారు లేరు.
ఓదార్చేవారు కూడా లేరు.
కానీ ఈ రోజుల్లో వృధ్ధాప్యం ఒక "అభిశాపం"
ఎవరికీ కష్ట పెట్టించకుండా వెళిపోతే,
మంచిదనుకునే రోజులివి.

## SISTAKARANA ASSOCIATION, KHARAGPUR
## PERFORMED
## FREE MASS SACRED THREAD CEREMONIES

**Our joy knew no bounds to inform that the Sistakarana Association, Kharagpur has created history by organising free MASS UPANAYANA (THREAD) ceremonies of about 10 boys on 22.8.2021, in local Balaji Mandir Complex, at Malancha Road, at Kharagpur in the auspicious hours at 8.00 am which was attended by about 300 Sista Karana Community people following Covid guide lines in toto and actively participated in the sacred ceremony. This is the first time of its kind in the history of century old Kharapur Sista Karana Community to organise such an amazing function. All the community people blessed the boys who were the cardinal part of this ceremony.The ceremony was performed in a great way by well experienced Purohits amidst all Hindu rituals, community customs and following all religious formalities including "Homam" and "Rudrabhisekham" during the ceremony.**

**Breakfast and lunch was also arranged at Balaji Temple Complex on that day and the Sista Karana Mahila Wing members were found to be very much active throughout the function. Mahila wing members Smt. R.Veenavani, Smt. D.Anuradha, Smt. K.Padmaja, Smt K.Navaneeta Patnaik, Smt. K.Krishna Kumari, Smt N.Aruna, Smt. U.Mausami Patnaik, Smt. D.Sailakshmi and many other Mahila members registered their presence in every nook and corner of the ceremony by taking an active lead in the entire programme to mark the celebration successful and more colourful in their traditional attires.**

**Sri. V.Umamaheswar Rao, Chief Advisor, and Executive Committee Members Sri. S.K.Giri, Sri. R.Divakar, Sri.K.Sanyasi Rao, Sri. B.Srinu Swamy, Sri. D.Kumaraswamy, Sri K.Sairam, Sri. D.K.S.Mahanti, Sri. K.Subramanyam, Sri. B.Srinivas Rao, Sri. U.Tirupati Rao, Sri. V.Prasanna Kumar and many others Sub-Committee members attended the celebration and blessed the participating boys in the ceremony.**

**The function was organised under the abled supervision of Sri B.Charan Patnaik. The Association extended its blessings to all the participants and special thanks to Sri. B.Charan Patnaik for playing a pivotal role in the celebrations.**



















# చరిత్ర సృష్టించిన ఖరగపూర్ సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమం

శిష్టకరణ అసోసియేషన్ ఖరగపూర్ కార్య నిర్వాహక సంఘం సభ్యులు ఈ రోజు అనగా 22.8.2021 (ఆదివారం ) ఉదయం స్థానిక మలంచా బాలాజీ మందిర సుందర ప్రాంగణంలో సుమారు పది మంది శిష్టకరణ అబ్బాయిలకు శాస్త్ర యుక్తంగా సామూహిక ఉచిత ఉపనయ కార్యక్రమం, హోమం, మరియు మేళ తాళాల మధ్య, వేద మంత్రాలతో ఘనంగా జరిపించారు. ఈ ఉపనయన కార్యక్రమం సరిగ్గా ఉదయం 8.00 గంటల శుభ ముహూర్తంలో జరిగింది. ఉపనయనం చేయించుకోబోయే అబ్బాయిలు, తమ తల్లిదండ్రులు, బంధువులతో సహా ఉదయం 6.30 గంటల సరికి మందిరానికి చేరుకున్నారు. అనంతరం రుద్రాభిషేకం జరిపించారు. ఈ సామూహిక ఉపనయన వేడుకలు వీక్షించుటకు సుమారు 300 మంది శిష్టకరణ సభ్యులు విచ్చేసేరు.

ఉదయం అల్పాహారంతో మొదలైన ఈ కార్యక్రమం మధ్యాహ్న భోజనాలతో ముగిసింది. ఈ కార్యక్రమం కార్య నిర్వాహక సభ్యులు శ్రీ బీ. చరణ్ పట్నాయక్ గారి పర్యవేక్షణలో మరియు శిష్టకరణ కార్య నిర్వాహక సంఘ సభ్యులు మరియు మహిళా విభాగ సభ్యులు శ్రీమతి రఘుపాత్రుని వీణావాణి గారు, శ్రీమతి కంటిమహంతి పద్మజ గారు, శ్రీమతి కొట్టక్కి కృష్ణకుమారి గారు, శ్రీమతి దళమంతరావు అనురాధ గారు, శ్రీమతి కంటిమహంతి నవనీత పట్నాయక్ గారు, శ్రీమతి నాగుమంత్రి అరుణగారు, శ్రీమతి డబ్బీరు సాయిలక్ష్మి గారు, శ్రీమతి ఉద్దండరావు మౌనమి గారు, మొదలగు వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

ఖరగపూరు శిష్టకరణ సమాజ వంద సంవత్సరాల చరిత్రలో ఇటు వంటి అద్భుతమైన కార్యక్రమం జరగడం ఇదే మొదటి సారి. ఖరగపూరు శిష్టకరణ అసోసియేషన్ ఈ రోజు ఉపనయనయం చేసుకున్న వాళ్ళందరికీ పేరు పేరునా ఆశీస్సులు తెలియజేస్తుంది.

















# "ఖరగపూరులో సోలాపూరు అమ్మవారి ఉత్సవాలు"

ఖరగపూరు గ్రామ దేవత సోలాపురి అమ్మవారి ఉత్సవాలు ఏప్రిల్ నెల నుండి సెప్టెంబరు నెల వరకు ప్రతి సంవత్సరం, ప్రతి సెటిల్మెంట్ లో ఘనంగా తొమ్మిది రోజుల పాటు జరుగు తుంటుంది.

సోలాపురి అమ్మవారి ఘటం తీసుకు వచ్చే రోజు అమ్మవారికి ఏ ఏ వీధులనుండి తీసుకు వస్తారో ఆ వీధులకు వేపతోరణాలతో, పూలతో, రంగు రంగుల ముగ్గులతో అలంకరిస్తారు. నాలుగు ప్రక్కల నుండు మైకుల ధ్వనితో ఆ ప్రదేశం దద్దరిల్లుతుంది. సాయంత్రం అయిదు గంటలకు బాజా భజంత్రీలతో కాళికాదేవి వేషాలతో అమ్మవారికి ఉరేగింపులతో తీసుకు వస్తారు. దారి పొడవునా అమ్మ వారికి స్త్రీలు, పురుషులు బిందెలతో ముర్రాటలు పోస్తూనే వుంటారు. ఆ తరువాత అమ్మవారికి మందిరం (పెండాల) లోకి తీసుకు వచ్చి  కూర్చోపెడతారు. అమ్మవారికి ప్రతిరోజూ వివిధ రూపాలలో పూలతో అలంకరిస్తారు. అమ్మవారికి రెండు పూటలా పూజలు, భోగం జరిపిస్తారు. భక్తుల రద్దీ సాయంత్రపు వేళల్లో ఎక్కువగా ఉంటుంది. తొమ్మిదవ రోజు అమ్మవారికి విశేషంగా అలంకరిస్తారు. ఆ రోజు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందరు పూజలు చేయిస్తారు. మొక్కులున్న వాళ్ళు అమ్మవారికి చీరలు చూపిస్తారు. కోళ్లను కొడతారు. ఆ రోజంతా చాల హడావిడిగా ఉంటుంది. పులి వేషాలు, విచిత్ర వేషాధారణలతో ఆ సెటిల్మెంట్ అంతా మైకులతో మారు మ్రోగుతుంటుంది. మధ్యాహ్నం అమ్మవారికి పలురకాల పిండివంటలు మరియు  రక రకాల కూరలతో అమ్మవారి ఎదుట  అన్న ప్రసాదం ఎత్తుగా కుంభం రూపంలో పోసి అమ్మ వారికి పూజ చేస్తారు. పూజానంతరం ఆ కుంభానికే ప్రసాద రూపంలో పంచుతారు.

ఆ రోజు సెటిల్మెంట్ అన్ని దారులలో సింహద్వారాలు కడతారు. రంగురంగు  ముగ్గులుతో, పూలతోరణాలతో,  మైకులతో సెటిల్మెంట్ దద్దరిల్లుతుంది. దారంతా వేదికలు వేసి వివిధ వేషాధారణలు వేస్తుంటారు. కొన్ని వేదికల పైన ఆధునిక నృత్య ప్రదర్శనలు జరుగుతుంటాయి. ఇవంతా పోటీల రూపంలో జరిపిస్తారు. ఉత్తమ నృత్య ప్రదర్శనలకు బహుమతు లిస్తారు. ఖరగపూర్ విడిచి వెళ్ళిపోయేవారు కూడా ఈ పండగలకు హాజరు కావడం విశేషం. వీధులంతా జనంతో నిండి ఉంటాయి.

ఆ రోజుల్లో ఈ పండగలలో పౌరాణిక నాటకాలు రాత్రి 9.00 గంటల నుండి తెల్లవారి జాము 4.00 గంటల వరకు జరుగు తుండేవి. ఆంధ్ర ప్రదేశ్ నుండి ప్రముఖ రంగస్థల నటులు, నటీమణులు వస్తుండేవారు. తులసి జలంధర, శ్రీ కృష్ణ రాయ భారం, హరిశ్చంద్ర లాంటి నాటికలు వేస్తుండే వారు. ఇవి గాక హరికథలు, బుర్రకథలు, కూడా ఖరగపూర్ లో జరుగు తుండేవి. కాలక్రమేణా మనుషుల అభిరుచులకు అనుగుణంగా రికార్డింగ్ డాన్సుల పరంపర రావడంతో, పౌరాణిక నాటకాలు కనుమరుగై పోయాయి. రీకార్డింగ్ డాన్సులకు కూడా కాలం చెల్లి, ప్రతి రోజూ పూజా పెండల్ల వద్ద తెరలు కట్టి సినిమాలు వేస్తుండే వారు. ఇప్పుడు అటువంటి వేవీ లేదు. పెండాల్ల వద్ద జైంట్ వీల్స్, టాయ్ ట్రైన్స్, గుర్రాల రింగ్స్, మిఠాయి, పానీపూరి, చాట్, కూల్ డ్రింక్స్ దుకాణాలు, పిల్లలకు ఆకర్షించే బొమ్మలు, బెలూన్, వగైరా దుకాణాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు అమ్మవారికి శుక్రవారం రోజు తెచ్చి, తొమ్మిదవ రోజు ఆదివారం నాడు అనిపే కార్యక్రమం కొన్ని సంవత్సరాలుగా జరుగు తున్నది. ఈ క్రమం కరోనా కారణంగా ప్రభుత్వ నిబంధనల దృష్యా అనుమతులు దొరక్క తప్పిందని చెప్ప వచ్చును.

కరోనా పూర్తిగా మటుమాయం కావాలని, మళ్ళీ సొలాపురి అమ్మవారి పూజలు యధావిధిగా ఉత్సాహంగా జరిపించు కోవాలని ఆ అమ్మ వారికి కోరుకుందాం.



# SOLAPURI MAA CELEBRATIONS IN KHARAGPUR

From April to September Kharagpur enjoys gleeful festive season in celebrating local Goddess "Solapuri Mata Puja" celebrations every year, in every Settlement for 9 days with pomps and pageantry. During this festive season, the settlement where the Puja will be organised the whole Settlement gives a look of some important holy place. The roads of the Settlement will be decorated with flower festoons, colourful lights and various other attractive decorations all around on the day of arrival of Goddess. Normally, Mata Puja starts on Friday and ends on 9th day Sunday.

All these nine days, regular Pujas will be performed on both the times. Evening times the rush becomes more. There will be fair near the Puja pendals. Temporary sweet, cold drink , Fruit, juice stalls, toy stalls etc. are installed near Mata puja pendal.

A puja schedule will be prepared well in advance with the knowledge and concurrence of local administration and the dates will be so arranged that it should not clash with any other settlement. Therefore the settlement pujas shall be permitted to organise one by one according to their turn.

About four decades ago there used to be Mythological dramas lasting for 7-8 hrs. continuously starting from 9.00.pm to morning 5.00 am and the people used to enjoy those dramas without any blink. The renowned stage artists used to come from Andhra Pradesh. The Mythological era gradually eroded by the slip of time. Besides dramas, Burra Katha and Hari Katha also gained ground and became popular in those days.

Gradually, the taste of the people changed by the lapse of time. The era of recording dances entered. Youth used to like the dances but this dance cultural also oozed away like a spirit of camphor within no time. Movie exhibitions near Pendals could not also survive for long.


On the ninth day, the immersion festival will be there. Devotees stand in bee ques to offer their pujas in the morning. Chicken sacrifices will be there. At about 12.30 pm a bulk of food with different types of home made south Indian preparations, called "KUMBHAM" will be offered to the Goddess and will be distributed the same as "Prasad" to the devotees. Whole day the dances of human tigers, bears, fancy dressed people will be seen dancing in the settlement. In the evening the well decorated roads with the tableau of various Gods and Goddesses, dances on decorated stages, human tiger dances, etc. and at the end the deity Solapuri Mara will be there and this long procession will be continued up to late night.

The people who left Kharagpur for good and settled in out stations will come during these celebrations and rejuvenate their memories with their friends and relatives.


Solapuri Mata is a powerful Goddess. Kharagpurians have abundant faith in Solapuri Mata. Mata solves people's every problem. One who believes her she never let them go with empty hands. Let us seek her blessings.











# దుర్గా పూజలకై ముస్తాబవుతున్న మా ఖరగపూర్

దుర్గాపూజ అస్థిర మంటపాలు(పెండాల్లు). ఎక్కడి కక్కడే తయారవుతున్నాయి. ఒక్కొక్క మంటపం ఒక్కోకో విధంగా తయారు చేస్తారు. కొన్ని మంటపాలు భారత దేశంలో ప్రఖ్యాతి చెందిన మందిరాలు, చారిత్రాత్మక కట్టడాలతో పోలి ఉంటాయి. మంటపాలు (పెండాల్ల) తయారీ ఖర్చులు లక్షల్లో ఉంటాయి. రంగు రంగు దీపాలతో దేవి మంటపాలను అందంగా అలంకరిస్తారు. దారి పొడవునా రంగు రంగు దీపాలతో "భూతల స్వర్గం"లా బెంగాల్ మారిపోతుంది.

మహాలయ (పొలాలమావశ్య) నుండి దుర్గా పూజ వాతావరణం నెలకుంటుంది. మహాలయా రోజు తెల్లవారి జాము నుండే ప్రతి ఇంటి టీ.వీలు, వీధులలో మైకుల ద్వారా "దేవీ చండి పాట్ "వినిపిస్తూ ఉంటుంది. ఆ మంత్రాలు వినుటకు శ్రావ్యంగా ఉంటాయి. ఆ రోజు బెంగాలీలు పితృ దేవతలకు తర్పణాలు సమర్పిస్తారు. ఇది బెంగాలీల గొప్ప సాంప్రదాయం.మహా షష్టి నుండి దుర్గా పూజలు ప్రారంభం. మహా అష్టమి రోజు దేవికి విశేషంగా పూజలు చేస్తారు.ఆ రోజు ప్రతి పెండాలలో ప్రసాద రూపంలో ఖిచిడీ, కూరలు మిఠాయిలు భక్తిలందరికి పెడతారు.పెద్ద పెద్ద ఢాకుల (డప్పుల) శబ్దాల మధ్య, దేవి మంత్రాలతో ఊరంతా మారు మ్రోగుతుంది.రాత్రియంబవళ్ళు తేడా లేకుండా, దేవీ దర్శనాలకై రోడ్లు జన సందోహంతో నిండి ఉంటుంది. బెంగాలీలు ఈ అయిదు రోజులు ఇండ్లలో వంటలు చేసుకోరు. ప్రతి పూజా మంటపాలలో ఉదయాన్నే లేచి, స్నానమాచరించి,రంగు రంగు చీరలు ధరించి,ముస్తాబై జుత్తులు విరబూసుకుని, ఆభరణాలతో నిజంగా దుర్గా దేవిల్లా తయారై పెండాళ్ళలో కూర్చుంటారు. ఖిచిడీ, రుచి కరమైన వంకాయ, ఆలుగడ్డ, పొటల్స్, గుమ్మడి కాయ, బచ్చలి ఆకులకాడలతో తయారైన రుచి, శుచి కరమైన కలగూర తప్పని సరిగా ఉంటుంది. దుర్గ దేవికి అతి ప్రీతికరమైన కూరే ఈ కలగూర. పాయసం, స్వీట్లు, అద్భుతమైన టమాటా చట్నీ, అప్పడాలు, ఆ ఖిచిడీతో వడ్డిస్తారు. ఆ ప్రసాదాన్ని భుజించి దేవి దర్శనాలకు గుంపులుగా వెళతారు. దారి పొడవునా పూజలకై తయారైన హోటళ్లలో ఫాస్ట్ ఫుడ్డులు, ఇడ్లీ, దోసలు వడలు, పానీ పూరి, కూల్ డ్రింక్స్, టీ, కాఫీలు త్రాగుతూ రాత్రుళ్ళు ఇండ్లకు తిరిగొస్తారు. మళ్ళీ రెండో రోజు అదే పని. దూర ప్రదేశాలలో నివసిస్తున్న బంధువులు, స్నేహితులు ఈ వేడుకలు వచ్చి చూచి ఆనందిస్తారు. ఆ అయిదు రోజులు వంగ గడ్డపై దుర్గా దేవి సంచరిస్తారని ప్రజల్లో ఒక నమ్మకం. ప్రతి ఇల్లు చుట్టాలు, బంధువులతో కిటకిట లాడుతూఁటుంది.

మహానగరం కోలకత్తాలో దుర్గా దేవి ప్రతిమలు గరిక పూసలతో ,పప్పులతో ,ధాన్యంతో రకరకాలుగా పోటీలు పడి తయారు చేస్తారు.

ప్రతి రోజు దుర్గా దేవి దర్శనానికి వెళ్లిన వారందరితో దేవికి ఉదయం పుష్పాంజలి జరిపిస్తారు. దశమి రోజు దుర్గా దేవికి పూజలు, వస్త్రాలు సమర్పిస్తారు. మహిళలు దేవి చెక్కెళ్ళకు కుంకుమ రాసి, అక్కడ గుమగూడిన వాళ్ళందరూ హోలీ పండగలా ఒకరి చెక్కిళ్ళకు మరొకరు కుంకుమ రాసుకొని దేవికి ఆనంద పరిచి "ఆబార్ సిగ్గి ఏషో మా" (అమ్మా మళ్లీ త్వరగా రామ్మా) అని ఆహ్వానిస్తారు. అదే రోజు మా ఖరగపూర్ రావణ మైదానంలో ఆది నుండి వస్తున్న సంప్రదాయం "రావణ దహనం." దూర ప్రదేశాల నుండి ఈ దహన కార్యక్రమం చూడడానికి ప్రజలు తండోప తండాలుగా వస్తుంటారు.

రోజులు మారినా, మన జీవన సరళిలో ఎనలేని మార్పులు వచ్చినా, మన పండగలు, పబ్బాలను మనం విడిచి పెట్టినా, ఇప్పటికి ఎప్పటికి మారనిది బెంగాల్లో దుర్గా పూజల సాంప్రదాయం. ఆ ఉత్సాహం, ఆ ఆనందం యువతలో కూడా ఇప్పటికి కనపడడం విశేషం. దుర్గా పెండాలల్లో చిన్ననాటి స్నేహితులు, ఉద్యోగాల రీత్యా వేరే దేశాలకు,రాష్ట్రాలకు వెళ్లిపోయిన స్నేహితులు, చెదిరిపోయిన స్నేహితులు కలుస్తుంటారు. గడిచిన రోజులను గుర్తు చేసుకొని ఉన్న కొన్ని రోజులు ఆనందంగా గడిపేస్తారు.

వాడాడ ఉమామహేశ్వర్ రావు

ఖరగపూర్.

# BALAVEDIKA

## BALAVEDIKA

AIPSKA is happy to announce that a new group "BALA VEDIKA", is formed exclusively for kids. This Vedika is like online Play School. Mothers are requested to get the tasks done by their kids. This Vedika has come up in a new and attractive way to cultivate the habit of learning in the kids. This Vedika will have song, recitations, dances, drawings fun etc.

This Vedika shall be conducted by experience persons. Get your kids' names registered right now. Hurry up! to get your kids names registered.

HARI MOHAN PATRO
GENERAL SECRETARY

## బాల వేదిక

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ చిన్న పిల్లలకై బాల వేదికను రూపొందించింది. ఈ వేదిక "ప్లే స్కూల్" తరహాలో ఉంటుంది. పిల్లలకు చదువుపై ఆశక్తి కలిగించే ఒక వేదిక. ఆట, పాట, నృత్యం, డ్రాయింగ్ సరదాలతో కూడిన ఒక వేదిక. ఈ వేదికను అనుభవిజ్ఞులైన వ్యక్తుల పర్యవేక్షణలో సంచలించ బడును. మీ పిల్లలకోసం ఈ వేదిక అందుబాటులోకి వచ్చేసింది.

మీ చిన్నారుల పేర్లు ఈ రోజే నమోదు చేయించండి.

కార్యక్రమం నిర్వహించే జట్టు వివరాలు

శ్రీ బి. శశాంక్
శ్రీమతి బి. రష్మీ
శ్రీమతి ఎన్.శ్యామల పట్నాయ
శ్రీమతి సుమన్ పట్నాయక్
శ్రీమతి పీ.రాగచంద్రిక

హరి మోహన్ పాత్రో,
ప్రధాన కార్యదర్శి
అ.భా.ప్ర శి. క. అసోసియేషన్

## Team Leaders

## బాల వేదిక రథ సారధులు



1. Sri B. Shashank [Ahmadabad]
శ్రీ బి. శశాంక్ [అహ్మదాబాద్]



2. Smt B. Rashmi [Ahmadabad]
శ్రీమతి బి. రష్మీ [అహ్మదాబాద్ ]



3. Smt N. Shyamala Patnaik [Raipur]
శ్రీమతి ఎన్.శ్యామల పట్నాయక్ [రాయిపూర్]



4. Smt Suman Patnaik, [USA]
శ్రీమతి సుమన్ పట్నాయక్ [యూ ఎస్ ఏ]



5. Smt P.Ragachandrika [Warrangal]
శ్రీమతి పీ.రాగచంద్రిక [వరంగల్ ]









# THE CHILD PRODIGY

## అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణాల "ఆభరణం"



### చిరంజీవి రాయగడ సుజీవ్ సాయి

శ్రీ రాయగడ శ్రవణ్ పట్నాయక్ (సాఫ్ట్వేర్ నిపుణులు)మరియు శ్రీ మతి డొంకాడ.యామిని దంపతుల పుత్ర రత్నమే ఈ చిరంజీవి రాయగడ సుజీవ్ సాయి. వయసు తొమ్మిది సంవత్సరాలు. చెన్నై లో "నారాయణ ఒలింపియాడ్ స్కూల్లో" ఐదవ తరగతి చదువు తున్నాడు.

పితామహులు శ్రీ.రాయగడ ప్రభాకర రావు గారు (శ్రీకాకుళం),
నాయనమ్మ శ్రీమతి (గొడబ)మాలతి గారు, మాతా మహులు
శ్రీ.డొంకాడ కైలాస రావు గారు విశాఖపట్నం,
అమ్మమ్మ : శ్రీమతి రాయగడ శారదాంబ గారు.

ప్రతిభా పాఠవాలు:

2021 ఫిబ్రవరి లో జరిగిన ప్రతిష్ఠాత్మక CNAPS ఒలింపియాడ్ పరీక్షల్లో చక్కని ప్రతిభ చాటాడు.

ISKO - అల్ ఇండియా మొదటి స్థానం,

ISSO - అల్ ఇండియా ఐదవ స్థానం, రాష్ట్రస్థాయి లో మొదటి రాంక్.

ISMO - అల్ ఇండియా - పన్నెండవ స్థానం, రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం.

CAMPK - 12 వారు ఈ మధ్యనే నిర్వహించిన వివిధ పోటీల్లో క్రింది బహుమతులు గెలుచుకున్నాడు

1. స్పెల్ బీ - మొదటి బహుమతి
2. మాథ్ ట్రైతలాన్ - మొదటి బహుమతి
3. ఐ హేవ్ గాట్ టాలెంట్ 3 - విజేత

ఇవి గాక తన ప్రతిభా పుటల్లో గమనించ దగ్గ మరి కొన్ని అంశాలు :---

1. పీరియాడిక్ టేబుల్ లో 118 మూలకాలు చూడ కుండా చెప్పగలడు.
2. భారత దేశ రాష్ట్రపతులు, ప్రధానులతో పాటు, అమెరికా అధ్యక్షుల మొత్తం పేర్లు చెప్పగలడు.
3. అమెరికా రాష్ట్రాలు, భారత దేశం లోని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు చెప్పగలడు.
4. శివతాండవ స్తోత్రం, లింగాష్టకం, సుమారు 50 కి పైగా ప్రార్ధనా శ్లోకాలు, భగవద్గీత శ్లోకాలు, భజన పాటలు పాడతాడు.

పాశ్చాత్య సంగీతం, శాస్త్రీయ సంగీతం, నృత్యంలో కృషి చేస్తున్నాడు.
శాస్త్రీయ సంగీతాన్ని శ్రీమతి వ్రి0దా మోహన్ గారి వద్ద నేర్చుకుంటున్నాడు.
కీబోర్డ్ యాప్స సహాయంతో సాధన చేస్తున్నాడు.

సుజీవ్ తలిదండ్రులతో పాటు, అన్న చిరంజీవి.రాజీవ్ పట్నాయక్ పాత్ర కూడా ఉంది. సుజీవ్ విజయ రహస్యం నిరంతర సాధన తో పాటు, టీవీ చూడక పోవటం, ఎటువంటి మొబైల్ గేమ్స్ ఆడక పోవటం.

చిరంజీవి సుజీవ్ సాయి భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలను సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ మనసారా ఆశీర్వదిస్తోంది.

## A JEWEL OF ALL INDIA PRAVASANDHRA SISTAKARANA ASSOCIATION







### MASTER RAYAGADA SUJEEV SAI

Master Rayagada Sujeev Sai is the youngest son Of Sri Rayagada Sravan Kumar Patnaik (software engineer) and Smt Donkada Yamini, now aged 9 years. He is grand son of Sri.Rayagada Prabhakar Rao of Srikakulam and Smt Godaba Malati. His maternal grandparents parents are Sri.Donkada Kailasa Rao of Visakhapatnam and Smt Rayagada Sharadamba.

Master Rayagada Sujeev Sai is studying in class V, Narayana Olypiad School ,Chennai.

His Talents:--

He established his prominence in the prestigious CNAPS Olypiad Examinations held in 2021 February.

ISKO - All India First Rank.

ISSO - All India Fifth Rank in National level &
First Rank in State level.

ISMO - All India Twelfth Rank and Third Rank in State level.

Master Sujeev got the following prizes in the Competitions organised by CAMPK - 12 this year.

1. Spell Bee - First Prize.
2. Math Traithlan - First Prize
3. I have got talent 3 - Winner.

Apart from this, he added many more feathers in his Cap such as:--

1. He has memorized all 118 elements of Periodic Table
2. He can recite the names of all Presidents and Prime Ministers of India and also the names of all the American Presidents so far elected Chronologically.
3. He can tell the names of all the States and capitals of United States of America and Indian States and Union Territories.
4. He can chant instantly Shiva Tandava Sthotram, Lingastakam, almost 50 Sanskrit slokas and also Bhagwat Gita slokas.

He's learning Carnatic music from Smt. Vrinda Mohan. Practising western music and dance on his own.

All India Pravasandra Sistakarana Association wishes this Child Prodigy to achieve many more laurels, awards and rewards in the colorful days to come.